www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 04 | అక్టోబర్ | 2024
పేజీలు 8

### సిఎంఆర్ కుంభకోణంపై
## సిబిసిఐడితో విచారణ జరిపించాలి
**సిపిఐ డిమాండ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిఎంఆర్ రైస్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురువారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సిఎంఆర్ రైస్ విషయంలో అధికారులు రైస్ మిల్లర్లు కుమ్మక్కై రూ. 400 కోట్ల ప్రజా ధనాన్ని మింగేశారని ఆయన ఆరోపించారు. లేవి విషయంలో ప్రతి ఏడాది వందల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకుని ఎగవేతకు పాల్పడుతున్న ఎందుకు

మిగతా 2లో..

### అటవీ అధికారుల ఆధీనంలో
# నిఘా రాబందు..!

- రాబందు కాలికి జిపిఎస్ ట్రాకర్
- సమీప గుట్టల్లో పట్టుకున్న అటవీ అధికారులు
- మావోయిస్టులు పంపిన నిఘా పక్షా అనే అనుమానాలు..?
- సమీపంలో సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంపులు





**ప్రజాపక్షం/భద్రాచలం :** కాలికి జిపిఎస్ ట్రాకింగ్, కెమెరాతో తిరుగుతున్న రాబందును ఎట్టకేలకు చర్ల అటవీ అధికారులు గురువారం పట్టుకుని తమ ఆదీనంలో ఉంచుకున్నారు. దానికి జిపిఆర్‌ఎస్ ట్రాకింగ్, కెమెరా ఉండటం తీవ్ర అశ్చర్యానికి గురిచేస్తోంది. వివరాల ప్రకారం, భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని చర్ల మండలంలో గత మూడు రోజుల క్రితం చర్ల మండల పరిధిలోని ఒక రాబందు సంచరించింది. ఎక్కడి నుంచి వచ్చిందో గాని ఏకలవ్య విద్యాలయం గుట్ట ప్రాంతానికి చేరుకుని ఎగరలేక కూర్చిండిపోయింది. ఎన్ని కిలోమీటర్ల మేరా ప్రయాణించిందో గానీ ఎగరలేని పరిస్థితుల్లో అలిసిపోయి అక్కడ వాలింది. దీనిని గమనించిన స్థానికులు కోడి మాంసం, ఇతర ఆహారం, మంచినీటిని అందించారు. అది

మిగతా 2లో..

### పాల్వంచ-కొత్తగూడెం పట్టణాలు
## కార్పోరేషన్‌తో మరింత అభివృద్ధి
**- పాల్వంచ నూతన ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్యే కూనంనేని**




**ప్రజాపక్షం/భద్రాచలం :** పాల్వంచ కొత్తగూడెం పట్టణాలను కలుపుతూ కార్పోరేషన్ ఏర్పాటు అయితే అభివృద్ధి సాధించవచ్చని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పాల్వంచలో నూతనంగా నిర్మించి పాల్వంచప్రెస్‌క్లబ్‌లో తొలి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసిన క్లబ్‌ను ప్రారంభించారు. పాల్వ ంచ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ వందల కోట్లరూపాయల నిధులతో అవుటర్ రింగ్ రోడ్ తో పాటు బైపాస్ రోడ్, వంతెనల పనులు త్వరలో

మిగతా 2లో..

### ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాజెక్టు
## కట్టుదిట్టంగా నిర్వహించాలి
**-ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ సర్వే పూర్తి చేయాలి**
**-అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఖమ్మం నియోజక వర్గ పరిధిలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఖమ్మం నగరంలోని 54వ డివిజన్, రఘునాథపాలెం మండలంలోని రాములుతండా గ్రామ పంచాయతీలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని

మిగతా 2లో..







# ఆ ముగ్గురే కీలకం..!

- అమాయక ప్రజలే వారి టార్గెట్
- లోన్ పేరుతో డబ్బులు దండుకుంటున్న వైనం
- రిజిస్ట్రేషన్లలో తప్పడు డాక్యుమెంట్లు సృష్టించడం వారి నైజం
- ప్రజాపక్షం కథనంతో నిఘా సంస్థల విచారణ

**ప్రజాపక్షం/వైరా:** వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2024 జులై 18న గంధం నగేష్ పేరు మీద జరిగిన రిజిస్ట్రేన్‌లో ఫేక్ బర్త్ సర్టిఫికెట్లు సృష్టించిన దానిలో ఆ ముగ్గురే కీలకమైన వాదన బలంగా వినిపిస్తుంది. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామానికి చెందిన గంధం నగేష్ తండ్రి గంధం గోపయ్య తల్లి గంధం మరియమ్మ పల్లిపాడు గ్రామంలోనే సుమారు 20 సంవత్సరాల క్రితం మరణించారు. అయితే వారికున్న ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా తండ్రి ఆస్తి కదా ఆడకూతురులతో ఇబ్బంది కూడా ఏమి లేకపోవడంతో

మిగతా 2లో..

## అటవీ అధికారుల ఆధీనంలో

# నిఘా రాబందు..!

(మొదటిపేజీ తరువాయి)

తింటున్న క్రమంలో రాంబందును వీడియోలు, ఫొటోలు తీశారు. సేదతీరిన అది శక్తిని పుంజుకుని ఎగిరిపోయింది. కాగా అది ఎగిరిపోయిన కొద్ది సేపటి తర్వాత వీడియోలు, ఫొటోలను చూస్తున్న స్థానికులకు దాని కాలికి జీపిఎస్ ట్రాకింగ్ ఉన్నట్లు గమనించారు. దీంతో ఆ రాబందు ఎక్కడిది, ఇక్కడికి ఎవరు పంపారు. అనే చర్చ పెద్ద ఎత్తున మొదలైంది. ఈవిషయం అటవీ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఫొటోలు, వీడియోలు ఆధారంగా జిపిఎస్ ట్రాకింగ్ ఆధారంగా అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టిన అటవి ఆధికారులు సమీప గుట్టల్లో రాబందు సంచారాన్ని గమనించి ఎట్టకేలకు పట్టుకుని చర్లలోని అటవీ కార్యాలయానికి తీసుకొచ్చి సంరక్షణలో ఉంచారు.

**నిఘా రాంబందా...?**

జిపిఎస్ ట్రాకింగ్, ఉన్న రాబందు చర్ల అటవీ ప్రాంతాల్లో సంచరించదంతో ఒక్క సారిగా అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఎన్నడూ లేని విధంగా ఓ పక్షి జిపిఎస్ తో ఈ అడవుల్లో సంచరించడం ఇదే తొలిసారి అని అంతా అంటున్నారు. ఇది మావోయిస్టులు పంపినా పక్కా లేక, ఇతర ప్రాంతాలకు సంబంధించిన రాబందు దారితప్పి ఇక్కడి అడవుల్లోనికి చేరుకుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ మధ్య కాలంలో వరుస నష్టాలతో ఉన్న మావోయిస్టులు చర్ల మండలంతో పాటు ఆనుకుని ఉన్న ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న సిఆర్‌పిఎఫ్ క్యాంపుల నిఘాను తెలుసుకునేందుకు పక్షికి శిక్షణ ఇచ్చి జిపిఎస్ ట్రాకింగ్‌ను అమర్చి పంపించారా అనేది అంతు పట్టడం లేదు.

**మహారాష్ట్ర జూ పార్కుకు చెందిందా... ?**

మహారాష్ట్రలోని ముంబాయి నెచురల్ హిస్టరీ సొసైటీకి చెందిన ఓ జూపార్కుకు సంబంధించిన రాబందుగా అనుమానిస్తున్నారు. రాంబదుల సంతతి అంతరించి పోతుండటంతో వాటి సంఖ్య పెంచాలనే ఉద్దేశ్యంతో జూ పార్కు నిర్వాహకులు ఈ రాబందును వేరే రాబందుల జాడ కనుక్కునేందుకు వదిలినట్లు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఏదీ ఏమైనప్పటికీ రాబందుకు జిపిఎస్ ట్రాకింగ్ ఉండటంతో తీవ్ర చర్చసాగుతోంది.

**సంరక్షణ కేంద్రానికి ...**

రాబందును ఆసీఫాబాద్ జిల్లా పావురాలగుట్టల వద్ద ఉన్న రాబందుల సంరక్షణ కేంద్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాబందుల సంతతి అంతరించిపోతుండటంతో వాటిని కాపాడేందుకు పక్షి ప్రేమికులు, శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. పర్యావరణానికి మేలు చేసే రాబందులు అవసరం చాలా ఉందని గమనించిన వారు వీటి సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 50 కంటే తక్కువ రాబందులు ఉన్నాయని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం సంరక్షణ కేంద్రంలో వీటి సంఖ్య ప్రస్తుతం 31కి చేరింది. రాబందుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

# ఆ ముగ్గురే కీలకం..!





(మొదటిపేజీ తరువాయి)

మాటలు సరిగా రాని గంధం నగేష్ అలానే ఉండిపోయాడు. కొన్ని రోజుల క్రితం నగేష్ ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనుకుంటున్న క్రమంలో వేలాద్రి వెంకన్న అనే ఇద్దరు వ్యక్తులు వారి వద్దకు వెళ్లి మీ ఇంటిని రిజిస్ట్రేషన్ చేపిస్తాం లోన్ ఇప్పిస్తాం ఎలాంటి సర్టిఫికెట్లు మీకు అవసరం లేదు. అన్ని మేమే చూసుకుంటాం డాక్యుమెంట్ రైటర్ కిరణ్ ఉన్నాడు. మేమంతా కలిసి మీకు రిజిస్ట్రేషన్‌తో పాటు లోన్ ఇప్పిస్తామని చెప్పడంతో చదువురాని నగేష్ వారితో ఏకీభవించారు. చలానాకు రూ.19500లు అయితే రూ.1.20లక్షలు లవుతాయని వారి వద్ద డబ్బులు లేవని అనడంతో మేమే డబ్బులు ఇస్తాంలో ఇప్పిస్తాం తర్వాత తీసుకుంటాం అని చెప్పి ఎంటి ప్రాంసరీ నోట్‌పై సంతకాలు తీసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆ ముగ్గురు సరికొత్త పందాలు ఏర్పాటు చేసుకున్నారు. గంధం మరియమ్మ 15 నవంబర్ 2017లో హైదరాబాద్ లోని ఇమేజ్ హాస్పిటల్‌లో మరణించినట్లు గంధం గోపయ్య 12 అక్టోబర్ 2019న హైదరాబాద్‌లోని ఇమేజ్ హాస్పిటల్‌లో చనిపోయినట్లు సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్‌లు ఏర్పాటు చేశారు. గంధం మరియమ్మ డెత్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1234గా గంధం గోపయ్య డెత్ రిజిస్ట్రేషన్ నెంబర్ 18365గా రిజిస్ట్రేషన్ కాపీలో చూపించారు. కాని వాస్తవానికి గంధం మరియమ్మ, గంధం గోపయ్య ఇద్దరు పల్లిపాడు గ్రామంలోని సుమారు 20 సంవత్సరాల క్రితం మరణించారు. ఇమేజ్ హాస్పిటల్‌లో వారు ఎలాంటి వైద్యం తీసుకోలేదు. ఎక్కడో ఒక ఫేక్ సర్టిఫికెట్ ఇమేజ్ హాస్పిటల్‌లో వైద్యం తీసుకొని అక్కడ మరణించినట్లు హైదరాబాద్ గ్రేటర్‌లో డెత్ సర్టిఫికెట్ ఇష్యూ చేసినట్లు రెండు సర్టిఫికెట్లను రిజిస్ట్రేషన్‌కు సమర్పించారు. ఆ డెత్ సర్టిఫికెట్‌లో క్యూర్ కోడ్ కనిపించకుండా చేయడంతో పాటు డిజిటల్ సిగ్నేచర్ లేకుండానే చేశారు. వారు ఇచ్చిన డెత్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ నెంబర్‌లో ఆన్‌లైన్‌లో కొడితే వేరే వాళ్ళు పేర్లు చూపించాయి. అప్పటి సబ్ రిజిస్టర్ కరుణ ఈ రిజిస్ట్రేషన్‌లో కీలకంగా వ్యవహరించిందని ఆరోపణ వినిపిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ అంటే ఒక ఐఎఎస్ క్యాడర్‌కు చెందిన వారు విధులు నిర్వహిస్తూ ఉంటారు. ఆ విధులు భరత్‌బాబు అనే అధికారి విధి నిర్వహణ సమయంలో సర్టిఫికెట్ మంజూరు చేసినట్లు సర్టిఫికెట్ చూపించారు. ఒక కీలకమైన బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్‌ని ఫోర్జరీ చేశారు. అంటే ఇంకా ఎలాంటి సర్టిఫికెట్లు వీళ్ళు ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసి ఉంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా వైరా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో పెద్ద ఎత్తున తప్పుడు సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణ లేకపోలేదు. విషయం బయటికి రావడంతో అమాయకమైన దంపతులను మోసం చేశారని విషయం తెలుసుకున్న ప్రతిపోట చర్చించారు. వెంకన్న వారితో రాయబారానికి ప్రయత్నించారు.

**ఫేక్ బర్త్ సర్టిఫికెట్లు పెట్టిన డాక్యుమెంట్‌కు ఈ నెల సెప్టెంబర్21న మార్ట్‌గేజ్...**

ఫేక్ డెత్ సర్టిఫికెట్లు పెట్టి 2024 జులై17న రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్ నెంబర్ 2985 డాక్యుమెంట్‌ను 2024 సెప్టెంబర్ 21వ తేదీన మార్ట్‌గేజ్ చేశారు. కాని మార్ట్‌గేజ్ చేసేటప్పుడు అధికారులు తప్పకుండా లింకులు పరిశీలించాలి. ఎన్ని లింకులు ఉన్నాయనేది కూడా సక్రమంగా చూడాలి కాని ఆ మార్ట్‌గేజ్ విషయంలో అలాంటి ఏమి జరగలేదు. గతంలో రిజిస్ట్రేషన్ అయింది కాబట్టి దానిని చూడకుండానే మార్ట్‌గేజ్ చేశారు. బ్యాంక్ అధికారులు కూడా లింకులు పూర్తిగా పరిశీలించకుండానే లోన్‌లు మంజూరు చేశారు. అంటే ఇది మొత్తం లింకు సిస్టంతో సాగుతుందని అర్థమవుతుంది. సామాన్యంగా అన్ని పత్రాలు ఉన్న వారికే లోన్‌లు ఇవ్వడానికి పదేపదే పత్రాలను పరిశీలించే అధికారులు దళారుల చేతుల్లో బంధీ అయ్యాయి. ఎలాంటి పరిశీలన చేయకుండానే పర్సంటేజీలతో లోన్‌లు మంజూరు చేయడం వెనుక ఓ పెద్ద కుట్ర జరుగుతుందని భావించవచ్చును.

**ప్రజాపక్షం కథనంతో నిఘా సంస్థలు విచారణ...**

ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితమైన డెత్ సర్టిఫికెట్‌తో రిజిస్ట్రేషన్ కథనంతో నిఘా సంస్థలు విచారణ ప్రారంభించాయి. పల్లిపాడు గ్రామంలో పర్యటించిన నిఘా సంస్థలు వాస్తవాలను తెలుసుకునేందుకు గ్రామంలో విచారించారు. అక్కడ నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన పలు విభాగాల అధికారులు రిజిస్ట్రార్‌ను కలిసి ఫేక్ డెత్ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ ఏ విధంగా జరిగింది. దానికి సంబంధించి డాక్యుమెంట్లు చూపించాలని అడగడంతో ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రార్ రామచంద్రయ్య వారికి డాక్యుమెంట్‌కి సంబంధించిన జిరాక్స్‌ను అందజేశారు. అనంతరం ఫేక్ డెత్ సర్టిఫికెట్లు పెట్టడంతో పాటు అమాయకులను మోసం చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కూడా ఆ విభాగాల అధికారులు విచారణ చేసినట్టు సమాచారం. అదేవిధంగా ఇప్పటికే జిల్లా పోలీస్ విభాగం ఫేక్ రిజిస్ట్రేషన్‌లో తప్పుడు బర్త్ సర్టిఫికెట్లు ఓ ఐఎఎస్ క్యాడర్‌లో ఉన్న అధికారి జారీ చేసే సర్టిఫికెట్లు సృష్టించడం పట్ల పెద్ద ఎత్తున విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

## పాల్వంచ-కొత్తగూడెం పట్టణాలు

# కార్పోరేషన్‌తో మరింత అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభం అవుతాయన్నారు. రాష్ట్రంలో రెండు పట్టణాలు కలిగిన నియోజకర్గాల్లో మూడవది ఈ నియోజకవర్గం అని అన్నారు. నియోజకవర్గంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో నూతనంగా అనేక సిసి రోడ్లు, డ్రైన్‌లు శంఖుస్థాపనలు చేస్తున్నామని, ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎండిసి త్వరలో విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకుంటామని, కేటిపిఎస్ 8వ దశ మరో యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సాయిబాబా, పూర్ణ చంద్రరావు, రాహుల్, అశోక్, నాగేశ్వరరావు, షేక్ సుభాని, సంజీవ్, నర్సింహారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ కుంభకోణంపై

# సిబిసిఐడితో విచారణ జరిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కవుతున్న ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని ప్రసాద్ తెలిపారు. సామాన్యుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించే అధికార యంత్రాంగం మిల్లర్ల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తుందని ప్రశ్నించారు. కొందరు మిల్లర్లు సంపన్నుల విషయంలో ప్రభుత్వం సాగిలపడుతుందని వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన పట్టించుకునే స్థితిలో లేదని ఆయన ఆరోపించారు. లేవి బియ్యం విషయంలో మిల్లర్లకు సానుకూలంగా పెద్ద మొత్తం ప్రజల సొమ్మును చెల్లిస్తున్నారని దీని వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని దశాబ్ద కాలంగా సాగుతున్న ఈ కుంభ కోణానికి సంబంధించి సిబిసిఐడి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తగు రీతిలో స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అవినీతికి పాల్పడిన రైసు మిల్లుల ఎదుట కూడా ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాజెక్టు

# కట్టుదిట్టంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

దీని కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి రెండు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పది ప్రాంతాలలో సర్వే ప్రారంభించామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఒక పట్టణ, గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో మాత్రం రెండు గ్రామీణ ప్రాంతాలలో సర్వే జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వే బృందం ఇంటింటికి తిరుగుతూ కుటుంబ వివరాలు సేకరించాలన్నారు. ఈ వివరాల ద్వారా ప్రత్యేక ఐడితో కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందించనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబానికి ఒక ఐడితో పాటు ప్రతి కుటుంబ సభ్యునికి ఒక ఐడి కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అర్హులైన లబ్దిదారులకు సరైన సమయంలో అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ముందస్తుగా ఆఫ్‌లైన్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామని వీటిని ప్రతిరోజు కంప్యూటర్‌లో భద్రపరిచి హైదరాబాద్‌కు ఏరోజుకారోజు వివరాలు అందజేస్తామన్నారు. రేషన్ కార్డుల జారీకి, ఫ్యామిలీ డిజిటల్ సర్వేకు సంబంధం లేదని ప్రతి కుటుంబాన్ని సర్వే చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం తహశీల్దార్లు సిహెచ్ స్వామి, లూథర్ విల్సన్, కార్పోరేషన్ సహాయ కమిషనర్ సంపత్‌కుమార్, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్‌కుమార్, ఎంపివో శ్రీనివాసరెడ్డి నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# తప్పిదాలకు తావులేకుండా సర్వే జరగాలి

**- జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్ర మోహన్**



ప్రజాపక్షం/భద్రాచలం : డిజిటల్ కార్డు సర్వేలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జరగాలని జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ అన్నారు. గురువారం ఆయన సర్వే తీరును పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు, ఇల్లెందు మండల పరిధిలోని పూబల్లి గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి ఆయన తగు సూచనలు చేశారు. నిర్ధిష్ట సమయంలో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఇంటి యజమానిగా మహిళ పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలన్నారు. అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్‌లో ఫొటో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీఓ మధు, మున్సిపల్ కమీషనర్ డాకు సింగ్, ఇల్లెందు మున్సిపల్ కమీషనర్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి




**-ప్రతి వారం అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలి**
**-విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు**
**-అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై సమీకృత కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌లలో అందిస్తున్న భోజనం, పిల్లలు పడుకునేందుకు డార్మెటరీ, మంచాలు, మరుగుదొడ్లు, స్నానాల గదుల లభ్యత, కుక్, వార్డెన్, హెల్త్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వారం జిల్లాలోని వివిధ వర్గాల అభివృద్ధి అధికారులు మూడు సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి భోజన నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో భోజన పదార్థాలు, సామగ్రి సరఫరా టెండరు జారీ చేసే సమయంలో గత రికార్డులను పరిశీలించి అర్హులకు, నాణ్యమైన పదార్థాలు సరఫరా చేసిన వారికే అందజేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మరుగుదొడ్ల నిర్వహణ స్థితిగతుల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రతి రోజు మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు వచ్చిన ఆహార పదార్థాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి డెలివరీ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి హాస్టల్‌లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల డెలివరీ, స్టోరేజీలో వీరిని భాగస్వామ్యం చేయాలన్నారు. హాస్టళ్లలో పిల్లలకు ఎప్పుడు తాజా భోజనం అందించాలని నిల్వ చేసిన భోజనం అందించవద్దన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులు కొంత సమయం ఆహ్లాదకరంగా గడిపేందుకు అవసరమైన స్పోర్ట్ మెటీరియల్ సౌకర్యం కల్పించాలన్నారు. హాస్టళ్లలో డోర్స్, కిటికీలకు వెంటనే మెష్ ఏర్పాట్లు, బ్యాగులు ఏ ర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల హాస్టల్స్‌లో రుతుక్రమ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ నాప్‌కిన్ డిస్పోజల్‌పై అవగాహన కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర మంచాలు, పరుపులు ఉండాలన్నారు. తక్కువ ఉంటే అందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఫుడ్ కమిటీ సంబంధిత విద్యార్థులతో ఏర్పాటు చేయాలని ఫుడ్ కమిటీలో కొత్తగా చేరే పిల్లలను భాగస్వామ్యం చేయాలని ఆమె తెలిపారు. వసతి గృహాలలో పనిచేసే వంట సిబ్బంది, వార్డెన్లకు, విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించడంపై అవసరమైన శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య ప్రకారం హాస్టల్స్‌లలో అదనపు టాయిలెట్ల నిర్మాణం, ప్రస్తుత టాయిలెట్ల మరమ్మతులకు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇంచార్జి మైనార్టీ సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఆర్‌సీవోలు కత్తి వెంకట్రామయ్య, కె. నాగేశ్వరరావు, ఈఈలు పి. విన్సెంట్ రావు, ఎస్ఎస్ రాంకోటి, డిఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో విధులకు హాజరు కావాలి

**కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని విభాగాలలో పెండింగ్ ఫైల్స్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకుని సకాలంలో వాటి డిస్పోజల్‌కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది ఉదయం 10.30 నుంచి లాగిన్ కావాలని సకాలంలో విధులకు హాజరు కావాలని అదేవిధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్అవుట్ తప్పనిసరిగా కావాలని బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇటీవల సంభవించిన వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తులకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చిన నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు బిసి కులాల వారిని కూడా కలుపుకుని కులస్తుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. సమస్యలతో వచ్చే కులస్తులకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతబ శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్, యర్రా అప్పారావు, బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల సమస్యకు త్వరలో పరిష్కారం




**మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్ తెలిపారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంజిల్లా సర్వసభ్య సమావేశం పిఆర్‌టియు నూతన భవనంలో గురువారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు సమావేశంలో సంఘం కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్‌టియు మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం, రీ గ్రూపింగ్ స్కేల్స్, 010 పద్దు ద్వారా వేతనాలు, మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ తదితర సౌకర్యాలు, రాయితీలు ఇప్పించిన ఘనత పిఆర్‌టియు సంఘానిదన్నారు. ఈ ఏడాది పండిట్, పిఈటి, ఇతర స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు 20వేలకు పైగా సాధించామన్నారు. త్వరలో ఎస్‌జిటి ఉపాధ్యాయులకు పిఎస్‌హెచ్‌ఎం ప్రమోషన్స్, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. సిపిఎస్ రద్దుకు పోరాడతామన్నారు. కెజిబివి, గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి హరిప్రసాద్, మాస ప్రతిక సబ్ ఎడిటర్ చిత్తులూరి ప్రసాదరావు, మాజీ జెడ్పిటిసి పిఆర్‌టియు మాజీ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు నంబూరి కనకదుర్గ, జిల్లా, మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

# రఘునాథపాలెం స్టేషన్‌ను సందర్శించిన నార్కోటిక్స్ సిఐ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను నార్కోటిక్స్ సిఐ బి. రాము సందర్శించారు. గురువారం నార్కోటిక్స్ సిఐ రాము స్టేషన్‌ను సందర్శించి ఎస్‌హెచ్‌వో ఉస్మాన్ షరీఫ్‌తో సమావేశమయ్యారు. ఇటీవల రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో గంజాయికి సంబంధించి కేసు నమోదైంది. దీనికి సంబంధించి నార్కోటిక్స్ సిఐ రాము ఆరా తీశారు. సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి డ్రగ్స్ కేసులలో తీసుకోవాల్సిన చర్యలపై తాను అవగాహన కల్పిస్తానని సిఐ రాము తెలిపారు. డ్రగ్స్ కేసులకు సంబంధించి ఏవిధంగా కేసుల నమోదు, నిందితులకు సంబంధించిన వివరాలు, డ్రగ్స్ రవాణా, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సిఐ ఉస్మాన్ షరీఫ్‌తో నార్కోటిక్స్ సిఐ రాము చర్చించారు. డ్రగ్స్ కేసులలో తీసుకోవాల్సిన ప్రొసిజర్స్‌ను వివరించారు.

# ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం





**ప్రజాపక్షం/ మధిర :** దసరా పర్వదినం పురస్కరించుకుని మధిర పట్టణంలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేసిన అమ్మవార్లను ప్రతిష్ఠించి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. గురువారం మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవీ అవతారంలో అలంకరించి భక్తులకు దర్శన సౌభాగ్యం కల్పించారు. పట్టణంలోని లడక్ బజార్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవ కమిటీ, దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మలను అందగా తయారు చేసి మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కోలాటమాడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేయగా చూపరులను ఆకట్టుకుంది. అదేవిధంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని బాలా త్రిపుర సుందరిదేవీ అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే పట్టణంలో పలు కమిటీల ఆధ్వర్యంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభం





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేవీ నవరాత్రోత్సవాలు రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ప్రా రంభమైన ఈ నవరాత్రోత్సవాలు తొమ్మిది రోజు ల పాటు నిర్వహించనున్నారు. పలు గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు తొమ్మిది రోజుల పాటు దర్శనమివ్వనున్నారు. వి. వెంకటాయపాలెం గ్రామంలో రామాలయంలో, బొడ్రాయి సెంటర్‌లో, వినాయక గుడి వద్ద, బిసి కాలనీలో అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు నవరాత్రోత్సవాలను జరపనున్నారు. నవరాత్రోత్సవాలతో పాటు బతుకమ్మ వేడుకలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## జిల్లాస్థాయి క్రీడల్లో సత్తా చాటిన యూనివర్సల్ విద్యార్థులు



**ప్రజాపక్షం/ తల్లాడ :** జిల్లా కేంద్రం ఖమ్మంలో గత మూడు రోజులు జరిగిన పాఠశాలల జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో వైరా జోన్ పరిధిలో యూనివర్సల్ విద్యార్థులు తమ సత్తాను చాటారు. యూనివర్సల్ విద్యాలయం నుండి కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహించిన డి.హరిదీప్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. కబడ్డీ పోటీల్లో వైరాజోన్‌కి మొదటి బహుమతి లభించడంలో హరిదీప్ కీలక పాత్ర పోషించాడు. అలాగే జూనియర్ వాలీబాల్ పోటీల్లో ఎస్.అఖిల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో వైరా జోన్‌కి మొదటి బహుమతి లభించడానికి కీలకపాత్ర పోషించాడు. అలాగే అథ్లెటిక్స్ నందు 100మీటర్స్ విభాగంలో బ్రౌంజ్ మెడల్ సాధించిన హరిదీప్ తర్వాత జరిగే ఇంటర్ డ్రిస్టిక్ కాంపిటేషన్‌కు ఎంపికైనందకు విద్యాలయం కరస్పాండెంట్ టికె.ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా అభినందించారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, మోహన్, పిఇటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల ఎంపిక..



**ప్రజాపక్షం/కరకగూడెం:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ కంటే కేశవ్ గౌడ్ ఆ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట, ఇల్లెందు తదితర నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం పార్టీ నాయకులని కలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరలోనే ఉన్నందున నాయకులు, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేలా పనిచేయాలని హిత బోధ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పినపాక నియోజకవర్గ ఇన్చార్జి పునేం నరేష్, అశ్వారావుపేట ఇన్చార్జి వూకే ముత్తయ్య దొర, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబోజీ బుద్దయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు గౌడ్, తల్లాడ వెంకన్న, ఈడా నాగ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**ప్రజాపక్షం/కల్లూరు:** సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మత్స్య సహకార సంఘం జిల్లా మండల సొసైటీల ఆధ్వర్యంలో గురువారం కల్లూరులో పాలాభిషేకం చేశారు. దసరా కానుకగా మత్స్య సహకార సంఘం సభ్యులకు చెరువులలో చేపలు పోసి పెంచేందుకు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా చేపల సొసైటీ తాత్కాలిక కమిటీ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నాయకురాలు లింగాల వాణి మరియు కల్లూరు సొసైటీ నాయకులు నారాయణ, నియోజకవర్గ చేపల సొసైటీ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వరదల కారణంగా నష్టపోయిన చేపల సొసైటీలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పకడ్బందీగా కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని వాచానాయక్ తండ గ్రామంలో డిజిటల్ కుటుంబ కార్డుల సర్వే ను గురువారం ఆర్డిఓ రాజేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు 40 కుటుంబాలలో ఉన్న సభ్యులందరినీ డిజిటల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తప్పనిసరిగా కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండి నమోదు చేయించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, సురేష్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ దేవి, పంచాయతీ కార్యదర్శి, స్థానిక ఆశ, అంగన్వాడి, వివోఏలు పాల్గొంటున్నారు.

# నల్లమోతు పిచ్చయ్య పోరాట చరిత్ర అజరామరం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం పినపాక గ్రామంలో గురువారం కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని పిచ్చయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా,, బడుగు, బలహీన వర్గాలకు అండగా అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రతిక్షణం ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే వ్యక్తిగా చరిత్రలో నిలిచారని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడిగా అనేక పదవులు చేపట్టి పార్టీ, పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మద్దోజు శ్రావణ్‌చారి, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నర్సింహారావు, నాయకులు పటాన్, మదార్‌ఖాన్, తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్ప, సత్యనారాయణ, పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పనులపై అలసత్వం వహిస్తే చర్యలు

**జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**



**ప్రజాపక్షం/తిరుమలయపాలెం :** గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధం పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తిరుమలాయపాలెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని రికార్డుల విషయంలో ఎలాంటి అవకతవకలు పాల్పడ వద్దని తగు చూచనలు చేశారు. గ్రామ పంచాయతీలో అవసరం ఉన్న పనులను ముందే గుర్తించి గ్రామస్తుల అందరి సమక్షంలో చేపట్టవలసిన పనులను గ్రామ సభ ద్వారా తెలియజేయాలని గ్రామాలలో ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు. పలు గ్రామ పంచాయతీలకు చేపట్టవలసిన పనులను ఎంపీఓ సూర్యనారాయణ కు తగు సూచనలు చేస్తూ పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించవద్దు గ్రామపంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసి ఉంచాలి స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ తదితర ప్రభుత్వ ఆస్తులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి ప్రభుత్వ కార్యాలయాల వద్ద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి, సుజాత గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పొలాలను పరిశీలించిన ఏడిఏఓ



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని గురవాయి గూడెం గ్రామ పరిధిలో బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు వరి పొలాలు సుమారు 70 ఎకరాలు పైబడి నేలకు అరగడంతో విషయం తెలుసుకున్న డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఇంకా కూసుమంచి గ్రామంలో ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాలను కుసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డీలరు పిఓవైస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలను చేయాలని, లైసెన్సు, స్టాక్ బోర్డు, మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. స్టాక్ బోర్డును రైతులుకి అర్థమయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు అందరూ విత్తన చట్టం, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్ మొదలైన వాటికి లోబడి వ్యాపారం చేయాలని ఎవరైనా నియమాలను అతిక్రమించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత మరియు మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు. అనంతరం కుసుమంచి రెవెన్యూలో గత రాత్రి గాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి మానస, గురవాయిగూడెం రైతులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం
# వ్యాపార సముదాయాలపై కంపెనీ నియంత్రణ ఉండాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియా పివి కాలనీ కోదండ రామాలయం వ్యాపార సముదాయాలపై కంపెనీ నియంత్రణ ఉండాలని కోరుతూ గురువారం మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు ఏరియా ఎస్ ఓ జి ఎం డి. శ్యాంసుందర్‌కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంలో యాజమాన్యాన్ని ఆలయ కమిటీ సభ్యులను కోరిన అంశాలను ప్రస్తావించారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీలో శ్రీ కోదండ రామాలయం,అయ్యప్ప దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో ఆలయాల నిర్వహణకు, నిత్య, నైవేద్య, పూజాది అర్చనలకు ఎంతో కొంత ఆర్థిక తోడ్పాటు ఉంటుందని ఆశించి సింగరేణి యాజమాన్యం సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ సమీపంలో వ్యాపార సముదాయాలు నిర్మించి వ్యాపారాలకు అద్దెకు ఇస్తున్నారని,అయితే శ్రీ కోదాడ రామాలయం ఆలయ కమిటీ నిర్మించిన షాపులను అద్దెకు తీసుకున్న వారిలో కొంతమంది వారు వ్యాపారానికి ఉపయోగించుకోకుండా సముదాయాన్ని అనగా షాపులను విస్తరించి వెనక ముందు షెడ్స్ నిర్మించి అధికరేట్లకు ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని, దీంతో షాపులపై ప్రతి నెల కిరాయికి సంబంధించి ఆలయ ఆదాయానికి గండిపడుతోందని, చారాన కమిటీకి చెల్లించి బారానాకి ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. సింగరేణి యాజమాన్యం, ఆలయ కమిటీ సభ్యులు స్పందించి తనిఖీలు నిర్వహించి గతంలో షాపులను అద్దెకు తీసుకున్న వారు షాపులలో వారు వ్యాపారాలు కొనసాగిస్తే సరే సరే లేకుంటే ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా వాటిని ఆలయ కమిటీని స్వాధీన పరుచుకొని సరసమైన అద్దెలకు సొంతంగా వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు అద్దెకి ఇచ్చేటందుకు, వారిని ప్రోత్సహించేందుకు ఆలయ కమిటీ ఆదాయాన్ని పెంచే దిశగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. కంపెనీ భూముల ఆక్రమణలకు సంబంధించి సింగరేణి సిఎండి బలరాం ఆదేశాలు ఈ విషయంలో కూడా అమలయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**




**ప్రజాపక్షం/మణుగూరు:** సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దీని కోసం గ్రామస్థాయిలో శాఖ సమావేశాలు నిర్వహించి డిసెంబర్ 26 నాటికి పార్టీ 100 సంవత్సరాల సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని దీని కోసం ఇప్పటి నుండే ప్రతి ఒక్కరు శ్రమించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ కార్యాలయంలో కొత్తపల్లి సీతారాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బి. అయోధ్య హాజరై మాట్లాడుతూ పార్టీ పుట్టి డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామాల్లో శాఖ సమావేశాలు నిర్వహించాలని, ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని, ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పాటుపడాలని, దీని కోసం గ్రామస్థాయి నుంచి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స రెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీ నారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గల సుధాకర్ లు మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, కార్యవర్గ సభ్యులు తోట రమేష్ జక్కుల రాజబాబు, ఆదర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, వజ్రా వెంకటేశ్వర్లు, వరలక్ష్మి , కనితి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముంపునకు గురైన వారందరికీ నష్ట పరిహారం చెల్లించాలి




**పగిడేరు శాంతినగర్ మహిళలు ఆందోళన**

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం పగిడేరు పంచాయతీలోని శాంతినగర్ పగిడేరులో ఆగస్టు 31న శనివారం అర్ధరాత్రి వచ్చిన వరదల కారణంగా సర్వం కోల్పోయామని, ముంపుకు గురైన వరద బాధితులందరికీ నష్టపరిహారం చెల్లించాలని గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ అర్ధరాత్రి అకస్మాత్తుగా వచ్చిన వరద కారణంగా బియ్యం, నిత్యవసర సరుకులు కొట్టుకుపోయాయని అన్నారు. వ్యవసాయానికి ఉపయోగపడే పంపుసెట్, వ్యవసాయానికి ఉపయోగించే యూరియా, మరి తదితర మందు బస్తాలు కరిగిపోయాయని తెలిపారు. పశువుల షెడ్లు కూలిపోయాయని తెలిపారు. శాంతినగర్ గ్రామంలో వరదల కారణంగా మట్టితో కట్టుకున్న గోడలు కూడా కూలిపోయాయని పేద మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఇంటిలో జీవనం గడుపుతున్నామన్నారు. ఎప్పుడు కులుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. వరద వచ్చిన రోజు పాములు తదితర విషపు పురుగులు ఇంట్లోకి కొట్టుకు వచ్చాయన్నారు. భయాందోళనలకు గురయ్యామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన 16,500 రూపాయలు ముంపు గురైన ప్రతి కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇసుక మేటలు కట్టాయని తొలగించేందుకు చాలా ఇబ్బందులు పడ్డామని అన్నారు. మూడు అడుగుల నుండి ఏరడుగుల వరకు వరద నీరు ప్రవహించిందన్నారు. మూడు రోజుల వరకు తాగేందుకు మంచినీరు, తినేందుకు ఆహారం లేక నానా అవస్థలు పడ్డామని అన్నారు. అధికారులు ఎస్టీ, ఎస్సీ, బీసీలమైన మాకు తీవ్రమైన ఆర్థిక నష్టం జరిగిందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు.

# మంత్రి కొండా సురేఖను భర్తరఫ్ చేయాలి

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**ప్రజాపక్షం/మణుగూరు:** మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని ప్రభుత్వ మాజీ విప్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండా సురేఖ మాటలు విన్న తర్వాత ఆమె మంత్రా...? కంత్రా..? అని మహిళా లోకం ప్రశ్నిస్తోందన్నారు. తెలుగు రాజకీయల్లో ఇప్పటివరకు ఇంత దిగజారిన మాటలు ఏ మంత్రి మాట్లాడలేదన్నారు. రేవంత్ రెడ్డి గాని, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి గాని ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంటే మంత్రి కొండా సురేఖను భర్తరఫ్ చేయాలన్నారు. మంత్రి పదవి నుండి తొలగించాలన్నారు. కొండా సురేఖ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం స్పందించకపోవడం దారుణం అన్నారు. మంత్రి కొండా సురేఖను తొలగించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు నమ్మకం పుర్తిగా కోల్పోతారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ కన్వెన్షన్ కూలగొట్టారని, కొండా సురేఖ నాగార్జున కుటుంబం చిల్లర వ్యాఖ్యలు చేశారన్నారు. మా నాయకుడు కేటీఆర్ మీద చిల్లర మల్లర ఆరోపణ చేస్తే బిడ్డా రేవంత్ రెడ్డి ఖబర్దార్.. కొండా సురేఖ కానీ, మంత్రులెవరైనా గాని పనిమీద దృష్టి పెట్టకుండా పనికి మాలిన ఆరోపణలు చేస్తే ప్రజాక్షేత్రంలో శిక్షిస్తామన్నారు. బీఆర్ఎస్ జోలికి వస్తే నడిరోడ్డు లో ఉరికిస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్లోనే నాగార్జున కుటుంబం మీద దాడి జరుగుతున్నట్టు అర్థమవుతుందన్నారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడని అనుమానం కలుగుతోందన్నారు. సోషల్ మీడియాలో ఎవరో కొండా సురేఖ ను ట్రోల్ చేస్తే, ఆ నెపం బీఆర్ఎస్ మీద నెట్టడం ఏమిటి..? ఫ్రస్టేషన్లో సురేఖ కేటీఆర్, నాగార్జున కుటుంబం మీద ఓ మంత్రి హోదాలో ఉండి దిగజారుడు వ్యాఖ్యలు చేయడమేమిటి అని ప్రశ్నించారు. ఇదంతా ఏదో కుట్రలా కనిపిస్తోందని, ఆ కుట్రలో మంత్రి కొండా సురేఖ రేవంత్ రెడ్డి ఇద్దరు పాత్ర ధరలే అనిపిస్తుందని రేగా అన్నారు.

# డిజిటల్ కార్డుల కోసం ఇంటింటి సర్వే ప్రారంభం



**ప్రజాపక్షం/కూసుమంచి:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డుల కోసం ఇంటింటి సర్వే ప్రక్రియ కూసుమంచి మండలంలో గురువారం ప్రారంభమైంది. ధర్మా తండా గ్రామాన్ని

**పైలెట్ ప్రాజెక్టు కింద ధర్మాతండా గ్రామం ఎంపిక**

పైలెట్ ప్రాజెక్టు కింద డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు అధికారులు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రక్రియను జిల్లా స్పెషల్ ఆఫీసర్ సురేందర్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో లబ్ధిదారుల జాబితాను సమర్థవంతంగా నిర్వహించాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. నోడల్ అధికారి రాజేశ్వరి పర్యవేక్షణలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,డిటి కరుణ శ్రీ, ఎంపివో రామచంద్ర రావు రెండు గ్రూపులుగా ఏర్పడి సర్వే జరుగుతుంది. 100 కుటుంబాలను సర్వే చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెన్స్ వేర్ బట్టల షాప్ ప్రారంభం



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామానికి చెందిన గోగు సాంబశివరావు నూతన ట్రెండ్ మాకెర్జ్) ఫ్యాషన్ క్లబ్ మెన్స్ వేర్ బట్టలు షాప్‌ని గురువారం కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానించి, ఘనంగా సత్కరించారు. అనంతరం వచ్చిన అతిథులు షాప్ యజమానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుమార్, పెద్దలు, గ్రామస్తులు, యూత్, ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దుర్గా నవరాత్రులు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో మొదలుకొని విజయదశమి వరకు జరిగే శరన్నవరాత్రి పూజలకు మండపాలు ముస్తాబు తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ రూపాలలో అమ్మవారిని కళాకారులు రంగురంగులతో, వివిధ ఆభరణాలతో ముస్తాబు చేశారు. ఉత్సవ కమిటీ వారు భక్తులకు పలు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ప్రత్యేకంగా కల్లూరు లోని ఎన్ఎస్పి లో అమ్మవారి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఊరేగింపు, బోనాలు అర్పించుట కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం నుంచి విజయదశమి వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేవి శరన్నవరాత్రి ప్రత్యేక కార్యక్రమాలను ప్రతిరోజు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ,ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియమ్మ, నాగమల్లేశ్వరరావు, నాగరాజు ,రాధ, రుక్మిణి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సోంపల్లి బీట్ ఆఫీసర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో బాధితులకు సాయం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సోంపల్లి బీట్ ఆఫీసర్ సోడే శ్రీరామ్ ఆధ్వర్యంలో కృష్ణసాగర్ పంచాయితీలో గల బత్తులనగర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయిన సోడె వెంకటేష్ ఫారెస్ట్ బేస్ క్యాంప్ కుటుంబాన్ని పరామర్శించి రూ 25వేల విలువ గల ఇంటికి అవసరమైన వంట సామాగ్రి, కిరాణా వస్తువులు, విద్యుత్ వస్తువులు ఫ్యాన్లు, లైట్లు, సర్వీస్ వైరు, నిత్యవసర వస్తువులు, కుటుంబ సభ్యులందరికీ బట్టు, మంచాలు, పిల్లలకు బ్యాగ్స్ బుక్స్‌లను డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ముసలమడుగు సెక్షన్ పాల్వంచ రేంజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా విరాళాలు ఇచ్చిన ఉద్యోగస్తులకు, సామాజిక కార్యకర్తలకు, ఫారెస్ట్ సిబ్బందికీ, స్థానిక గ్రామస్తులకు, కలివేరు, పూసుగుప్ప, కృష్ణసాగర్ సోడే కుటుంబ సభ్యులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాత్రికేయుని కుటుంబానికి ప్రెస్ క్లబ్ పరామర్శ

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన పాత్రికేయులు పల్లంటి రమేష్ కుటుంబాన్ని బూర్గంపాడు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ బాధ్యులు గురువారం పరామర్శించారు. రమేష్ కుమార్తై సాయి జాహ్నవి ఎడమ కాలి బోన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకున్న ప్రింట్ మీడియా అధ్యక్షులు పండగ రాములు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు రమేష్ నివాసానికి వెళ్లి జాహ్నవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాహ్నవి త్వరగా కోలుకోవాలని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ప్రెస్ క్లబ్ కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు మోహన్‌రావు, గౌరవ సలహాదారు గుద్దేటి ప్రవీణ్‌కుమార్, సభ్యులు గోడపర్తి రాంబాబు, తేజావత్ గాంధీలు ఉన్నారు.

## పిఆర్‌టియు జిల్లా కార్యదర్శిగా రవికుమార్



**ప్రజాపక్షం/ బోనకల్ :** పిఆర్‌టియు సంఘం జిల్లా కార్యదర్శిగా సిహెచ్.రవికుమార్, ఉపాధ్యక్షులుగా కొమ్ము శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఖమ్మంలో గురువారం జరిగిన ఆ సంఘ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా కమిటీలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. తమకు జిల్లా కమిటీలో సముచిత స్థానాన్ని కల్పించినందుకు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, మండల అధ్యక్షులు కొనకంచి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించాలి

**-100 శాతం ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి**
**-అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని గర్భిణీ మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ గర్భిణీ మహిళల వైద్య సేవలపై , గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో చేయించాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలతో ట్యాగ్ చేయాలని, ప్రసవ సమీపంలో ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తలు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని, గర్భిణీ స్త్రీలలో అనీమియా కేసులను గుర్తించి వారికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అవసరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డెంగీ కేసులు వచ్చిన ప్రాంతాలలో సర్వే నిర్వహించాలని అవసరమైన నేపథ్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ వేణుమనోహర్, జెడ్పి డిప్యూటీ సిఈవో నాగలక్ష్మి , డివిజనల్ పంచాయతీ అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే విజయం తథ్యం

**జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే భవిష్యత్తు ప్రణాళికలు ఏర్పరచుకుని దానికి అనుగుణంగా కష్టపడితే విజయం తథ్యమని రాష్ట్ర మైనింగ్, శాండ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్ ఖమ్మం వచ్చిన సందర్భంగా గురువారం వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్‌పై అవగాహన కల్పించారు. అధ్యాపకులు చెప్పిన అంశాలను, వారు నేర్పిన వివిధ రకాల అంశాలను జాగ్రత్తగా నేర్చుకోవాలన్నారు. వివిధ అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో టెక్నాలజీని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని దానిని దుర్వినియోగం చేయకూడదన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలని, తపన, ఆరాటం, కసి ఉండాలన్నారు. లక్ష్యాన్ని సాధించడంలో వెనకంజ వేయకూడదన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా నిజాయితీతో, పట్టుదలతో ముందుకు వెళ్లిన వారు మాత్రమే విజేతలుగా నిలుస్తారన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న సర్వజ్ఞ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో , జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన సర్వజ్ఞ విద్యార్థులకు మెమోంటోలను అందజేసి అభినందించారు. పాఠశాల యాజమాన్యం సురేంద్రమోహన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమ, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** గత నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో బుగ్గ వెంకట నరసమ్మ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నా మండల అధికారులను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 5నెలలుగా వేతనాలు రాక కార్మికుల కుటుంబాలు గడవక గోస పడుతుంటే అధికారులు ఏమి పట్టనట్టుగా వ్యవహరించడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెను చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ ప్రభుత్వం కనీస వేతనాల చట్టం అమలు చేసి కార్మికులందరికీ కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దుబ్బా ధనలక్ష్మి , నిమ్మల మధు, వర్క రుక్మధరావు, ఎస్కే మస్తాన్, సాయిరత్న, గంటా శ్రీనివాస్‌రావు, పద్దం తిరుపతమ్మ, తేజావత్ క్రాంతి, ఓరుగంటి శ్రీను, నల్లి సుజాత, అన్నవరపు ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ 14వ వార్డు పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక





**డిజిటల్ సర్వే నిర్వహిస్తున్న అధికారులు**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా 14వ వార్డును పైలెట్ ప్రాజెక్ట్‌గా పైలెట్ ప్రాజెక్ట్ ఫ్యామిటీ డిజిటల్ కార్డు సర్వేను వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు, తహశీల్దార్ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ కోటయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న తీరును చైర్మన్ జైపాల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం డిజిటల్ కార్డు సర్వేను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సర్వే బృందం తొలుత పైలెట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేసుకున్న ప్రాంతాల్లో మున్సిపాల్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ఇంటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టి ఆ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం సర్వే అయినా అనంతరం డిజిటల్ కార్డులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్‌లో బతుకమ్మ సంబురాలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు అంబురాన్ని అంటాయి. గురువారం పాఠశాలలో నిర్వహించి న వేడుకల్లో సంస్కృతి, సంప్రదాయా లు ఉట్టిపడేలా విద్యార్థినిలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. మహంకాళి అమ్మవారి వేషధారణతో చిన్నారులు కనువిందు చేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ పాల్గొన్నారు. దేశంలో ఎక్కడ జరగని అద్భుతమైన పూల పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అన్నారు. డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుంచి సంప్రదాయకంగా జరుపుకుంటామన్నారు. తొమ్మిది రోజుల పాటు పూలను పూజిస్తూ ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రులకు పూజ సామగ్రి అందజేత



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లి నవరాత్రుల పూజలకు సంబంధించి, గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు 10రోజులకు గాను చీరలు, పూజ సామాగ్రిని అమ్మవారి మాల ధరించిన భక్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఎండీ యాకూబ్ ఆలి, ఎస్సీ సెల్ నాయకులు తొగర శ్రీను, ముదిరాజ్ కుల పెద్ద మనిషి తురక రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, కోశాధికారి పెర్ని వెంకటేశ్వర్లు, ఇమ్మడి సీతారాములు, చెవుల లక్ష్మి , నారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

# మహోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద దసరా సందర్భంగా జరిగే నవరాత్రి ఉత్సవాలకు, జాతరకు రావాలని కోరుతూ దేవాలయ కార్యనిర్వహణ అధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు గురువారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, అమ్మవారి జాతర ఆహ్వాన పత్రికను అందజేసి, జాతరకు ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో దేవాలయ జూనియర్ అసిస్టెంట్ పగడాల మోహనకృష్ణ పాల్గొన్నారు.

# బతుకమ్మతో కోలాహలంగా మహిళలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** దసరా సందర్భంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బతుకమ్మ పండుగ మొదటి రోజు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభం కాగా, రెండవ రోజు గురువారం కారేపల్లిలో వైభవంగా నిర్వహించారు. కారేపల్లిలో బొడ్రాయి సెంటర్, పెద్దమ్మ తల్లి ఆలయంలో మహిళలు బతుకమ్మను పలు రకాల పూలతో పేర్చి అటుకుల బతుకమ్మగా రెండవ రోజు కొలిచారు. దసరా సెలవులు కావడంతో పట్టణాల్లో చదువుకునే యువతీ యువకులు సైతం స్వగ్రామానికి చేరుకొని ఉత్సాహంగా బతుకమ్మ పండుగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** దసరా సందర్భంగా నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం కారేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో శివాలయం భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో వడ్డే సాయికిరణ్, తనూజ దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. దసరా పురస్కరించుకొని జాతరతో పాటు తొమ్మిది రోజులు జరిగే ఉత్సవాలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు ఆధ్వర్యంలో దేవాలయ శాఖ కార్య నిర్వహణ అధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు ఏర్పాట్లను చేశారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో గ్రామస్తులు ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల వద్ద సాయి శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలి



**-అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలి**
**-సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం రఘునాథపాలెం మండలం రాములుతండా గ్రామ పంచాయతీలో చేపడుతున్న సర్వేను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సర్వేలో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించి కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజక వర్గంలో రెండు ప్రాంతాలు ఒకటి పట్టణ, రెండు గ్రామీణ ప్రాంతాలలో ఎంచుకుని చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబంలో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక రాష్ట్రం, ఒక కార్డు క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులకు వివరాలు అందించి సర్వేకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అశోక్‌కుమార్, తహసీల్దార్ లూథర్‌విల్సన్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నాలుగు బృందాల ఆధ్వర్యంలో సర్వే...**

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని రాములుతండా గ్రామ పంచాయతీని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ గ్రామ పంచాయతీలో సర్వేకు సంబంధించి ఎంపిడివో, తహసీల్దార్ , ఎంపివో, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ నేతృత్వంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. అధికారులతో పాటు ఒక్కో బృందంలో పంచాయతీ కార్యదర్శితో సర్వే చేపట్టారు. రాములుతండా జిపిలో మొత్తం 160 కుటుంబాలు ఉన్నాయి. రేషన్‌కార్డు ఆధారంగా ఉన్న కుటుంబాల జాబితా ప్రకారం సర్వే చేపట్టారు. ఆ జాబితాలో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలతో పాటు పెళ్లయిన ఆడపిల్లలు ఉంటే వారి పేర్లు తొలగించడం, చనిపోయిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా పెళ్లయిన వారి ఆడపిల్లల పేర్లు నమోదు చేయడం వంటి వివరాలు సర్వేలో సేకరిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఇతర వివరాలను సర్వే బృందం ప్రభుత్వం సూచించిన ఫార్మెట్‌లో సేకరణ చేపట్టారు. మరో రెండు రోజుల పాటు సర్వే చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# చివరికి అందని సాగర్ నీరు

**ఇబ్బందులు పడుతున్న రైతులు..**

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని బస్వాపురం, మేజర్ ఆయకట్టు పరిధిలో పెద్ద కోరుకొండి, బసవాపురం, కలకోడిమ గ్రామాల పరిధిలోని 100 ఎకరాల లో ఉన్న వరి పంట కు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత 20 రోజుల క్రితం పాలేరు మరియు సూర్యాపేట వద్ద గండ్లు పడటం తో చిరు పొట్ట దశలో ఉన్న పంట పొలాలు చేతికందే దశలో నీరు రాకపోవడం వల్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గండ్లు మరమ్మత్తులు పూర్తయిన తర్వాత కూడా నీరు రానందన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్యలో రెండు రోజులు పాటు వర్షం రావడం వల్ల ఆ వర్షపు నీటికి పంట కొంచెం మెరుగైంది. గత పది రోజుల నుంచి నీరు రానందున వరి పంట వడబడిపోతూ నెర్రలు బా రుతుంది. పూర్తిస్థాయిలో చివరికి నీరు అందనందన చేతికి అందే దశలో చాలీచాలని సాగర్ నీటితో పంట పొలాలు ఆగమాగం అయ్యే పరిస్థితి ఉందని పెద్ద కోరుకొండి, బస్వాపురం, కలకోడిమ, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జల వనరుల శాఖ అధికారులను వివరణ కోరగా పూర్తిస్థాయిలో చివరి వరకు నీరందిస్తామని, సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# ప్రజలకు శ్రేష్ఠమైన తాగునీరు అందించటమే లక్ష్యం




**మిషన్ భగీరథ ఎస్.ఈ. సధాశివకుమార్**

**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** జిల్లాలోని ప్రజలకు శ్రేష్టమైన తాగునీటి అందించటమే ప్రధాన లక్ష్యమని మిషన్ భగీరథ ఎస్.ఈ. సధాశివకుమార్ పేర్కోన్నారు. మండల కేంద్రం లో రైతువ వేదికలో పంచాయతీ అపరేటర్ల కు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఆయన ప్రారంభించిన అనంతరం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలో ప్రజానీకం కు మంచినీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీటి సరఫరా విషయంలో మేళకువలు నేర్పించేందుకు ఆపరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటర్ ట్యాంకుల ను షెడ్యూల్ ప్రకారం శుభ్రం చేయాలని అన్నారు. చేతి పంపులు, బోరులను ఎలా మరమ్మతులు చేపట్టాలి అనే విషయాలను తెలియజేసేందుకు జిల్లా అంతటా శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీటి సరఫరా విషయంలో ఆపరేటర్లు అప్రమతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, డీఈఈ ఓం ప్రకాష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి శివ, మెకానిక్ టి.నాగేశ్వరరావు, పంపు ఆపరేటర్లు బొడ్డు ఆంజనేయులు, వీరయ్య, రహిముతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో ప్లేట్ మీల్స్ ప్రారంభం

**కలెక్టర్ ఆలోచనకు ప్రతిరూపమే ఈ ప్లేట్ మిల్స్**




**ప్రజాపక్షం/సుజాతనగరః** సుజాతనగర్ మండల కేంద్రంలో ఏపీజీవీబీ గ్రామీణ బ్యాంకు వద్ద ఇందిరా మహిళా శక్తి ఫుట్ కోర్ట్ గురువారం ప్లేట్ మీల్స్ కార్యక్రమాన్ని ఏపీజీవీబీ మేనేజర్ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక భరోసా కోసం ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు వారి కుటుంబానికి ఎంతో ఆర్థిక చేయూత కలిగిస్తాయన్నారు. అనంతరం మహిళా సంఘాల కమ్యూనిటీ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆలోచనకు ప్రతి రూపమే ఈ ప్లేట్ మిల్స్ కార్యక్రమం అని, డ్వాక్రా మహిళలకు ఇలాంటి ఆర్థిక చేయూతనందించే కార్యక్రమాలను పరిచయం చేయాలని తెలిపారన్నారు. దీనిలో భాగంగానే డ్వాక్రా సంఘంలో ఉన్నటువంటి మహిళలతో ఈరోజు మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లేట్ మిల్స్ 30 రూపాయలు తో రుచిగా అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేట్ మీన్స్ లో జీరా రైస్, పుదీనా రైస్, లెమన్ రైస్, కార్డ్ రైస్, టమాటా రైస్ వంటి రకరకాల మీల్స్ ని తక్కువ ధరకే కస్టమర్లకు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు ఇది ఎంతో అనువుగా ఉంటుందన్న సదుద్దేశంతో బ్యాంకు వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్లే కాకుండా మండలంలోని అన్ని ప్రాంతాల ప్రజలు అది తక్కువ ధరకు లభించే ఈ ప్లేట్ మిల్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీల, ఫుడ్ కోర్ట్ నిర్వాహకురాలు జయలక్ష్మి ,వివోఏలు పద్మ, మహిళలు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్త బృందానికి వితరణ

**ప్రజాపక్షం/కల్లూరుః** అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించు అన్నదాన కార్యక్రమానికి వంట సామాగ్రి నిమిత్తం విరాళంగా దేవరపల్లి నాగప్రసాద్ వారి యొక్క కుమారుడు లక్ష రూపాయలను పంపించిన నిధిని అయ్యప్ప భక్త బృందానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్ , ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చలివాది నగేష్, మోటమర్రి వేణు, కాటేపల్లి కిరణ్ కుమార్, దారా సురేష్, అప్పలనాయుడు, గుర్రం పెద్ద శ్రీనివాసరావు, మోటమర్రి శ్రీను, మాధవరావు, వెంకటేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతను పలువురు అభినందించారు.

## మధిర 17వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



**ప్రజాపక్షం/ మధిర :** రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు కుటుంబసర్వే నిర్వహణకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మధిర మున్సిపాల్టీ పరిధిలోని 17వ వార్డును ఎంపిక చేశారు. ఈ వార్డులో మొత్తం 170కుటుంబాలు ఉన్నాయి. గురువారం ఆ వార్డులో తహశీల్దార్ రాంబాబు ఆధ్వర్యంలో అధికారుల బృందం సర్వే చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మధిరలో చైన్ స్నాచింగ్‌కు యత్నం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో చైన్‌స్నాచింగ్ యత్నానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని లింగాల కమల్‌రాజు ఇంటికి తూర్పువైపు ఉన్న రోడ్డులో బుధవారం రాత్రి 8.30గంటల సమయంలో మహిళ ఉద్యోగి వాకింగ్ చేస్తుండగా హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి ఆమె మెడలో చైన్‌ను లాక్కునే ప్రయత్నం చేయగా ఆమె కేకలు వేయటంతో దొంగ పరారీ అయ్యాడు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించగా టౌన్ ఎస్సై సంధ్య సంఘటనాస్థలంలో ఉన్న సిసి కెమెరాలు పరిశీలిస్తున్నారు.

## వరదలపై కేంద్రం వివక్ష తగదు

**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** వరదల పై కేంద్రం వివక్ష తగదని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు పేర్కోన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...వరదలతో తీవ్రంగా నష్టపోయినప్పటికీ కేంద్రం వివక్ష చూపటం సరికాదని అన్నారు. ఏపీ కి రూ. 1036 కోట్లు , తెలంగాణ కు రూ. 416 కోట్లు మాత్రమే నిధులు కేటాయించటం దారుణం అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి నిధులు సాధించలేకపోయారని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీజేపీ నిధులు కేటాయిస్తుందని అన్నారు. వర్షాలు, వరదల వలన ప్రజలు చాలా నష్టపోయారని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలలో తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. కోలుకోలేని నష్టం ను కంటితుడుపు చర్యగా తీసుకున్నారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఇప్పటికైనా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో పాలేరు నియోజక వర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన ఏవో నర్మద



**ప్రజాపక్షం/సుజాతనగరః** సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్ గ్రామ పంచాయతీలో గల ఎం టి యు 12 62 వరి రకం వేసిన రైతుల వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఏవో నర్మద గురువారం రైతులతో కలిసి పరిశీలించారు. ఇటీవల కొంతమంది రైతులు ఎం టి యు 12 62 రకం వరి విత్తనాలు నాటిన పంట పొలాలు 160 రోజులకు రావలసిన పంట దశ 100 రోజులకే కంకి ఈనడం జరిగిందని, గమనించిన రైతులు ఆందోళనకు గురై వ్యవసాయ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఏవో నర్మదా రైతులతో కలిసి వరి పంట పొలాలను పరిశీలించి శాస్త్రవేత్తలకు కంపెనీలకు సమాచారం అందించి పరిశీలించమని తెలియజేశారు. సుజాతనగర్ మండలానికి సంబంధించిన పలు ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులను తనిఖీ చేసి, రికార్డులను స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శరత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/పెనుబల్లిః** లక్ష్య టాలెంట్ స్కూల్లో ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ఆధ్వర్యంలో గురువారం కన్నుల పండుగగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. లక్ష్య టాలెంట్ స్కూల్లో స్కూల్ విద్యార్థినీ లు తిరొక్క పూలతో 15 అడుగుల బతుకమ్మను పేర్చి బ్రతుకు నివ్వమ్మా అంటూ పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బాలికలు సంప్రదాయ వస్త్రాదారణలు ధరించి బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ కోలాట నృత్యాలతో ఆడి, పాడి అలరించారు. స్కూల్ ఆవరణలో గౌరీ దేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చదువులలో బాగా రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని గౌరీ మాతను బాల బాలికలు కోరుకున్నారు. బాలికలు, స్కూల్ అధ్యాపకరాళ్లు తల్లిదండ్రులు బతుకమ్మలను వియ్యం బంజర్ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది, బాల బాలికలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో
# సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేయాలి



**డియస్సి వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డియస్సి పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరం రోటరీ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన డియస్సి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో డియస్సి అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్‌జిటి పోస్టుల అభ్యర్థుల కోసం ఎనిమిది బృందాలు, ఎస్ఎ పోస్టుల అభ్యర్థుల కోసం ఆరు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. డియస్సి పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియాలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మంజిల్లా పరిధిలో ఎస్‌జిటి 508, స్కూల్ అసిస్టెంట్లు 855, ఎల్‌పి 49, పిఈటిలు 30 మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపికయ్యారన్నారు. వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, మండల విద్యాధికారి పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు



**-ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు**
**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పది అడుగుల బతుకమ్మ**

**ప్రజాపక్షం/కూసుమంచి :** చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా.! ఏమేమి పువ్వుప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయోప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయోప్పుడే గౌరమ్మాe.. అంటూ బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్స్ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు తమచిట్టి చేతులతో తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్ర ధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేసింది. వేడుకలను ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు బప్పుడి కల్ప(గైనకాలజిస్ట్), సింధూ(డెండిస్ట్), మండల వ్యవసాయ అధికారిణి ఆర్ వాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యా జమాన్యం. చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వా సులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆట పాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యా లు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సౌజన్య, ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ పేరుతో మమ్మల్ని వేధించారు..



**మాకు చదువురాదు.. మమ్మల్ని మోసం చేశారు : గంధం నగేష్, అంజలి దంపతులు**

**ప్రజాపక్షం/వైరా:** వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్ కిరణ్ అతనికి ఏజెంట్లుగా ప్రవర్తిస్తున్న వేలాద్రి వెంకన్న మమ్మలను వేధించి ఇబ్బందులకు గురి చేశారని గంధం నగేష్, అంజలి దంపతులు తెలిపారు. జులై 18 2024న గంధం నగేష్ పేరు మీద పల్లిపాడు గ్రామంలో ఉన్న ఇంటిని రిజిస్ట్రేషన్ చేశారు. ఆ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి డాక్యుమెంట్ రైటర్ కిరణ్ అతను ఏజెంట్లు వేలాద్రి వెంకన్న రిజిస్ట్రేషన్‌తో పాటు లోను ఇప్పిస్తామని చెప్పి రూ.1.20లక్షలు డబ్బులు తీసుకున్నారని, ఆ తర్వాత మమ్మలను తీవ్ర ఇబ్బందులు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపక్షంతో గంధం అంజలి భర్త నగేష్‌తో కలిసి మాట్లాడుతూ నా భర్తకు మాటలు సరిగా రావని వేలాద్రి వెంకన్న ఇద్దరు మా ఇంటికి వచ్చి మీ ఇంటిని రిజిస్ట్రేషన్ చేపించడంతో పాటు మీకు లోన్ ఇప్పిస్తామని చెప్పి రిజిస్ట్రేషన్‌కు రూ.1.20లక్షలు డబ్బులు అవుతాయని మేము చేపిస్తాము లోన్ వచ్చిన తర్వాత మాకు ఇవ్వండి అంటూ ఎంటి ప్రాంసరీ నోటు చెక్కులపై సంతకాలు పెట్టించుకున్నారని, మమ్మల్ని డబ్బులు కోసం తీవ్రంగా వేధించారని మనోవేదనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులైన మాతో ఆడుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు గురి చేసి మోసం చేసిన ఆ ముగ్గురిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి మోసపూరిత వ్యవహారాలు ఎక్కడ జరగకుండా చూడాలని వారు తెలిపారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ అంటేనే మా కనుసైగల్లో నడుస్తుందని మేము చెప్పిందే వేదం అంటున్న డాక్యుమెంట్ రైటర్ కిరణ్‌కు ఆయన ఏజెంట్లు వేలాద్రి వెంకన్నపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మేము పోలీసులు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# భారీ మోసాన్ని విఫలం చేసిన కెనరా బ్యాంకు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని జూబ్లిపుర కెనరా బ్యాంక్ శాఖలో ఒక సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకి సంబంధించిన మెప్మా ఆర్పి చేసిన విఫలయత్నం నివ్వెరపరిచింది. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలోని కెనరా బ్యాంక్‌కి గత కొద్ది రోజుల క్రితం వేరే బ్యాంక్‌లోని హెల్ప్ గ్రూప్ లోన్‌లని టేకోవర్ చేసుకుని లోన్ సౌకర్యం కల్పించాలని విన్నపాలు వచ్చాయి. బ్యాంకు వారు నియమాలకనుగుణంగా కావాల్సిన పత్రాలని సమర్పించాలని సూచించారు. తదుపరి అవసరమైన పరిశీలన చేసి బ్యాంక్ లోన్ మంజూరు చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా గ్రూప్ సభ్యుల ఖాతాలోకి జమ చేయాల్సిన సమయంలో కెనరా బ్యాంక్ సిబ్బంది గ్రూప్ సభ్యులను విచారిస్తుండగా గ్రూప్ లీడర్లు తమకు రూ. 20లక్షల రుణం మంజూరైనట్టు మెసేజ్ వచ్చిందని కాని వారికి రూ. 10వేలు సబ్సిడీ వచ్చింది. తిరిగి వాటిని చెల్లించాల్సిన అవసరం లేదని మెప్మా రిసోర్స్ పర్సన్ చెప్పినట్లుగా గ్రూప్ సభ్యులు బ్యాంక్ సిబ్బందికి తెలిపారు. తమకు ఈ లోన్‌తో ఎటువంటి సంబంధం లేదని రూ. 20లక్షల రుణం గురించి తమకు చెప్పకుండా రూ.10వేల సబ్సిడీ వస్తుందంటే మాత్రమే తాము అప్లికేషన్‌పై సంతకాలు పెట్టామని వారు వివరించారు. సభ్యుల సమాచారం మేరకు జరిగిన మోసపూరిత చర్యని బ్యాంక్ వారు గుర్తించి సంబంధిత మెప్మా ఖమ్మం విభాగం వారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేలా భరోసా పొందారు. బ్యాంక్ సిబ్బంది అన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లని ఉద్దేశిస్తూ ఏ ఊరి నుండి అయినా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు రుణాలు అవసరం ఉన్నట్లయితే బ్యాంకు వారిని నేరుగా సంప్రదించి లబ్ది పొందగలరని సూచించారు. ఇట్టి మోసపూరిత చర్యని సకాలంలో గుర్తించి పెద్ద మోసాన్ని కెనరా బ్యాంక్ చాకచాక్యంగా స్పందించి నివారించగలిగారు. బ్యాంకు ఎంత జాగ్రత్తగా కస్టమర్ సేవలు అందిస్తున్నాయనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు. మోసానికి పాల్పడ్డ మెప్మా రిసోర్స్ పర్సన్‌పై కెనరా బ్యాంక్ చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా ఉండాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో చేపట్టే సర్వే కచ్చితమైన వివరాలతో పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. ఐదు నియోజకవర్గాల్లో సాగుతున్న ఈసర్వేలో కలెక్టర్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భఆగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీలలో వార్డులు ఎంపికి చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2443 కుటుంబాల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్డులో కుటుంబ యజమానికి పేరు, పుట్టిన తేదీలు, కుటుంబ యజమానికితో గల సంబంధాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన వారి వివరాలు, పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన వారి వివరాలు తొలగించాలన్నారు. కొత్తగా వివాహమైన వచ్చిన వారి వివరాలు, పిల్లల వివరాలు నమోదు చేయాలన్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫొటో పొందుపరచాలన్నారు. ఈ స ర్వేలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు, తహాశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకుడు
# రాయల నారాయణ గుండెపోటుతో మృతి

**-శోకసముద్రమైన కుటుంబ సభ్యులు**




**ప్రజాపక్షం/వైరా:** వైరాలో తెదేపా నాయకుడు రాయల నారాయణ(49) గుండెపోటుతో మృతి చెందాడు. నారాయణ మరణవార్త తెలియగానే వైరాలో రాజకీయాలకు కచిచతంగా అందరు దిగ్భ్రాంతికి గురయ్యారు. అందరితో కలిసి ఉండే రాయల నారాయణ గుండెపోటుతో మరణించారు అన్న విషయం ఎవరు నమ్మలేకపోయారు. నారాయణ ఇద్దరు కూతుళ్ళు తండ్రి మరణవార్తతో శోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి భౌతికఖాయం వద్ద పిల్లలు ఏడుస్తున్న తీరరు ప్రతిఒక్కరిని కంటతడి పెట్టించింది. నాన్న న్నా అంటూ వారి రోదన చెప్పలేము ఎందుకంటే ఎంతో కష్టపడి ఇద్దరు ఆడకూతురులను ఒక పొజిషన్‌లో నారాయణ ఉంచాడు. పిల్లలు చేతికి వచ్చిన సమయంలో నారాయణ మరణం ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోతుంది. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి గోపాలరావు, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి నాగి, భూమాత కృష్ణమూర్తి, బొర్రా రాజశేఖర్, జైపాల్, ఫనితి సైదులు, కట్ల సంతోష్, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి, చెరుకూరి చలపతి, పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు ఉన్నారు.

# ధృవపత్రాల పరిశీలన పకడ్బందీగా ఉండాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** డిఎస్సి 2024 అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం కొత్తగూడెం సింగరేణి స్కూల్లో జరుగుతున్న ధృవత్రాల పరిశీలనా కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ 1:3 నిష్పత్తిలో ఎన్నికైన అభ్యర్థుల పత్రాల పరిశీలనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే నివృత్తి చేయాలన్నారు. పరిశీలకులకు అనుమానాలు ఉంటే వెంటనే రాష్ట్ర అధికారులను సంప్రదించాలన్నారు.